క్లుప్తంగా

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న ఎంపీపీ తదితరులు

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని అబ్దుల్లానగర్ నుంచి కప్రాయిపల్లి మీదుగా రుద్రవెల్లి బ్రిడ్జి వరకు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.3.35 కోట్లు మంజూరు చేసినందుకు ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ గోడ్శల ప్రభాకర్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శనివారం సీఎం కేసీఆర్, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి డైరెక్టర్ గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ యాదమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు రాగీరు సత్యనారాయణ, సుంకరి రవి, గోడ్శల రాజేశ్వర్, రాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ట్రినిటీ స్కూల్‌లో పింక్ కలర్ డే



వేడుకలు ప్రారంభిస్తున్న డైరెక్టర్ మంజుల

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో శనివారం పింక్ కలర్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవీబీ కృష్ణారావు జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. చిన్నారులు, ఉపాధ్యాయులు పింక్ కలర్ దుస్తులతో అలరించారు.

బోనాలోత్సవం ప్రారంభం

చౌటుప్పల్: మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలో శ్రీఆంథోల్ మైసమ్మ దేవాలయ వార్షిక బోనాలోత్సవ వేడుకలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పుట్ట మట్టిని తీసుకువచ్చి వేడుకలు ప్రారంభించారు. అఖండ దీపారాధన, గణపతిపూజ, పుణ్యాహవచనం, లలిత సహస్ర నామార్చన, సప్తశతి హోమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో కొమిరిశెట్టి విజయ్‌కుమార్–శిరీష దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఈఓ మోహన్‌బాబు, అభివృద్ధి కమిటీ చైర్మన్ సిద్దిపేట శేఖర్‌రెడ్డి, సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, దేవాలయ కమిటీ సభ్యులు బాబు, ఏ.ప్రతాప్‌రెడ్డి, శంకరయ్య, ఎస్.రమేష్, కె.నవీన్, ఎర్రయ్య, పొన్నయ్య, శ్రీధర్ గౌడ్, మహేందర్, రాజీవ్, చంద్రశేఖర్, జంగారెడ్డి, మైసమ్మ, తదితరులు పాల్గొన్నారు.


వైభవంగా ఈదమ్మ కల్యాణ మహోత్సవం

భువనగిరి: భువనగిరి పట్టణంలో శనివారం ఈదమ్మ తల్లి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనను నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు జనగాం పాండు, పట్టణ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, నిర్వాహకులు పాల్గొన్నారు

కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పూజలు

ఈదమ్మ కల్యాణ మహోత్సవానికి డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుర్రాల లక్ష్మమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన వెంట తంగళ్లపల్లి రవికుమార్, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు సోమయ్య, గుర్రాల శ్రీనివాస్, నారాయణ, సత్తయ్య ఉన్నారు.

'పాల్వాయి స్రవంతే కోవర్టు'



మాట్లాడుతున్న ఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్: ఇటీవల పార్టీ పదవులు పొందిన తమను కోవర్టులంటూ పీసీసీ అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి సంబోధించడం సరికాదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. నిజమైన కోవర్టు పాల్వాయి స్రవంతేనని ధ్వజమెత్తారు. చౌటుప్పల్‌లోని రాజీవ్‌స్మారక భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసమే గాంధీ భవన్ వద్ద ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. కోవర్టు వ్యాఖ్యలను ఉపసంహరించుకోకపోతే కార్యకర్తలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో మండల, మున్సిపల్ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహగౌడ్, నియోజకవర్గ కోఆర్డినేటర్ గూడూరు వెంకట్‌రెడ్డి, బ్లాక్, పట్టణ మహిళా అధ్యక్షులు జెల్ల పద్మ, అబ్బాస్‌బేగం, నాయకులు బత్తుల శ్రీహరి, కేతరాజు అచ్చయ్య, ఊదరి శ్యామ్, శ్రీనివాస్, తీగుళ్ల చంద్రయ్య, సప్పిడి లింగారెడ్డి, బొజ్జ బుచ్చయ్య, దోర్నాల శ్రీనివాస్, లగ్గోని వెంకటేశం, పందుల రాజేష్, దొనకొండ కృష్ణ తదితరులున్నారు.

మరపురాని మహానేత వైఎస్సార్

భువనగిరిటౌన్ : ప్రజా శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి జనం హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని శనివారం భువనగిరిలోని విద్యానగర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి అనిల్‌కుమార్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టి.రవికుమార్, కె.సోమయ్య, చిక్కుల వెంకటేశం, కె.వెంకటేష్, బి.సత్యనారాయణ, మజహార్, వనితరాములు, గంగభవాని, కైరంకొండ వెంకటేష్, అదినారాయణ, సలావుద్దీన్, జగన్, గుర్రాల శ్రీనివాస్, ఎండీ నజీర, కోట పెద్దస్వామి, పిట్టల బాలరాజు, అవైస్‌చిస్తీ, కాలేరు వినోద్, రఫియోద్దీన్, ఎజాజ్ పాల్గొన్నారు.

బీబీనగర్: వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా బీబీనగర్ మండలంలోని గూడూరు టోల్‌ప్లాజా వద్ద ఆయన విగ్రహానికి డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నివాళులర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్ నివాళులర్పించారు.

భువనగిరిటౌన్: వైఎస్సార్ పేదల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేశారని వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా భువనగిరిలోని విద్యానగర్‌లో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వి వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు ములుగు రాములు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కరకాల రమేష్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు షకీల్, పట్టణ మైనారిటీ అధ్యక్షుడు వాహెద్, బీబీనగర్ మండల అధ్యక్షుడు మట్ట శ్రవణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

వైఎస్సార్ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఈరపాక నర్సింహ, పడిగేల రేణుక, రాహుల్ ఉన్నారు.

యాదగిరిగుట్ట: వైఎస్ రాజశేఖరరెడ్డిని తెలుగు ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, టీటీడీ లోకల్ అడ్వైజరీ సభ్యుడు వడ్లోజు వెంకటేష్ అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని వైకుంఠ ద్వారం వద్ద కేక్ కట్ చేసి, ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు.



భువనగిరిటౌన్: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో మొలుగు రాములు, కృష్ణ, సుర్వి వెంకటేష్‌గౌడ్, కరకల రమేష్, ఇండ్ల శ్రీనివాస్, తుమ్మల నర్సింహ, జనార్దన్, కల్యాణ్‌గౌడ్, తోటకూరి రవి, దొంతిసరం సిద్దు తదితరులున్నారు.

యాదగిరిగుట్ట రూరల్: దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని శనివారం యాదగిరిగుట్ట మండలంలోని రామాజీపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కుండె సిద్దులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వంగపల్లిలోని అమ్మఒడి అనాథాశ్రమంలో వృద్ధులకు, మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొగిలిపాక శంకర్, నరేష్, కృష్ణస్వామి, నమిలె కేశవులు, శ్రీశైలం, విఘ్నేశ్ ప్రసాద్, శివ, మణికంఠ, గుర్రం బాలస్వామి, నరేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్: చౌటుప్పల్‌లో శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రాజీవ్‌స్మారక భవన్‌లో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్లాక్, మండల, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, ఏపూరి సతీష్, సుర్వి నర్సింహగౌడ్, నియోజకవర్గ కోఆర్డినేటర్ గూడూరు వెంకట్‌రెడ్డి, బ్లాక్, పట్టణ మహిళా అధ్యక్షులు జెల్ల పద్మ, అబ్బాస్‌బేగం, నాయకులు ఉన్నారు.

వలిగొండ: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా వలిగొండలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అదేవిధంగా గోకారంలో రాజశేఖర రెడ్డి విగ్రహానికి ఎంపీపీ నూతి రమేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో పాశం సత్తిరెడ్డి, కుంభం వెంకట పాపిరెడ్డి, బొల్ల శ్రీనివాస్, కంకల కిష్టయ్య,



భువనగిరిటౌన్: నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అతహర్, నాయకులు

పబ్బు సురేందర్, బతిని లింగయ్య, కాసుల వెంకన్న, పాలకుర్ల వెంకటేశ్, నరేందర్, రమేష్, సంజీవరెడ్డి, గంజి నారాయణ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని చందేపల్లి గ్రామంలో శనివారం వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గ్యార నరేష్, రంగల్ల రాజుకుమార్, షేక్ జానివియా, రగాళ్ల విజయ్, ప్రసాద్ తదితరులున్నారు.

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, రాసమల్ల యాదయ్య, బైకని నరేందర్, గుత్త రవీందర్‌రెడ్డి, నరేష్, యాదయ్య, రమేష్, లింగస్వామి, నర్సింహ, స్వామి తదితరులున్నారు.

బొమ్మలరామారం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సాఆర్ పేదల గుండెల్లో పదిలంగా ఉన్నారని వైఎస్సార్‌టీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వి వెంకటేష్ గౌడ్ అన్నారు. శనివారం వైఎస్సార్ జయంతి సందర్భంగా బొమ్మలరామారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



మోటకొండూర్: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



సంస్థాన్ నారాయణపురంలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



వలిగొండలో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

● భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని కనుముకుల గ్రామంలో రూ.10 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన యువజన సంఘం భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్ యాదవ్, బాత్క లింగస్వామి, సర్పంచ్ కోట అంజిరెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షురాలు బత్తుల మాధవి, ఉపసర్పంచ్ పాక నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, రాజా బహద్దూర్ వెంకట్రామిరెడ్డి, యువజన సంఘం అధ్యక్షుడు కోట మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు కోట రమణారెడ్డి, కోట అజిత్‌రెడ్డి, రమేశ్ రెడ్డి, నరేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

భువనగిరి: నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసే వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన సుమారు 80 మంది కార్యకర్తలు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు జనగాం పాండు, పాల సంఘం మాజీ అధ్యక్షుడు నర్సింహ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా బస్వాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ కొల్పుల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, నాయకులు నరాల వెంకటస్వామి యాదవ్, కస్తూరి పాండు తదితరులు పాల్గొన్నారు.



యువజన సంఘం భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

బీఆర్ఎస్ తిరుగులేని రాజకీయ శక్తి

● డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: బీఆర్ఎస్ అంటే తిరుగులేని రాజకీయ శక్తి అని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం ఆలేరు మండలం గొలనుకొండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొమ్మరాజుల అశోక్ ఆధ్వర్యంలో 100 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్‌రెడ్డి వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కార్ రాష్ట్రానికి ఏమిచ్చిందో చెప్పాలన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో ప్రగతిపథాన నడిపిస్తున్న కేసీఆర్ మహోన్నత నాయకుడు అని కొనియాడారు. మూడోసారి కూడా రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, జిల్లా నాయకులు మిట్ట వెంకటయ్యగౌడ్, మోత్కుపల్లి ప్రవీణ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మామిడాల నర్సింహులు, మండల యూత్ ప్రెసిడెంట్ అయిలి కృష్ణగౌడ్, మార్పెల్లి బిక్షపతి, గ్రామశాఖ అధ్యక్షుడు బాకి శ్రీను, ఎగమామిడి లక్ష్మారెడ్డి, డాక్టర్ కుమారస్వామి, కొమ్మరాజుల వెంకటేష్ తదితరులున్నారు.



బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

ఎంపీటీసీ సభ్యుడు వినోద్‌రెడ్డి మృతి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు దోడ వినోద్ రెడ్డి(60) అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం హైదారాబాద్‌లో మృతి చెందాడు. మృతదేహాన్ని గ్రామానికి తీసుకురాగా.. ఎంపీపీ గుత్త ఉమాదేవి, పీఏసీఎస్ చైర్మన్లు జక్కడి జంగారెడ్డి, యాదిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేంచందర్‌రెడ్డి, సర్పంచ్ యాదవరెడ్డి, బచ్చనగోని గాలయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు తదితరులు నివాళులు అర్పించారు.



వినోద్‌రెడ్డి (ఫైల్)

ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తా

● ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



క్రీడాకారులకు దుస్తులు అందజేస్తున్న సునీత

ఆలేరురూరల్: ప్రజాదర్బార్‌లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత తెలిపారు. శనివారం ఆలేరులోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. రెవెన్యూ సంబంధిత సమస్యలు, డబుల్ బెడ్ రూం ఇళ్లు, ప్లాట్లు, ఆసరా పింఛన్లు, రహదారులకు మరమ్మతులు, దళితబంధు తదితర సమస్యలపై విజ్ఞప్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, కౌన్సిలర్లు బేతిరాములు, బాలస్వామి, కుండె సంపత్, పూల శ్రవణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రీడాదుస్తుల పంపిణీ

ఆలేరురూరల్: ఉమ్మడి నల్లగొండ జిల్లా సబ్ జూనియర్ బాలికల ఫుట్‌బాల్ ఫైనల్‌లో ఎంపికైన జట్టుకు శనివారం ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే గొంగిడి సునీత చేతుల మీదుగా, దాత మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 2శాతం రిజర్వేషన్లు కల్పించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు, పూల నాగయ్య, గడసంతుల మధుసూదన్, రేణుక, పాండు, కర్ణాకర్, పుట్ట మల్లేషం, ఆడెపు బాలస్వామి, బేతి రాములు, పత్తి వెంకటేష్, కుండె సంపత్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సామాజిక వర్గాన్ని అణిచివేయడం తగదు

బొమ్మలరామారం: కాంగ్రెస్ పార్టీలో గిరిజన సామాజిక వర్గాన్ని అణిచివేయడం తగదని మండల సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీ రాములు నాయక్ అన్నారు. బొమ్మలరామారం మండలంలోని చీకటిమామిడి గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన గిరిజన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆలేరు నియోజక వర్గంలోని ఒకే ఒక్క మండలంలో గిరిజన నాయకుడికి మండల అధ్యక్ష పదవి ఉంటే దానిని సైతం తొలగించడం సరికాదన్నారు. కార్యక్రమంలో శంకర్ నాయక్, నర్సింహ నాయక్, వెంకటేష్ నాయక్, శ్రీహరి నాయక్, శ్రీను నాయక్, బల్‌రామ్ నాయక్, వాలు నాయక్, వీరు నాయక్, నరేష్ నాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



భువనగిరిటౌన్: సమ్మె శిబిరం వద్ద మాట్లాడుతున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



ఆత్మకూరు(ఎం)లో సహపంక్తి భోజనాలు చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

భువనగిరిటౌన్: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. భువనగిరి ఎంపీడీఓ, జెడ్పీ కార్యాలయం ఎదుట స్కూల్ స్వీపర్స్, గ్రామ పంచాయతీ కార్మికులు వేర్వేరుగా సమ్మె చేపట్టారు. శనివారం దీక్ష శిబిరాలను సందర్శించి వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు, స్కూల్ స్వీపర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమయ్య, రవికుమార్, కోట పెద్దస్వామి, మైలారం వెంకటేశం ఉన్నారు.

చౌటుప్పల్: పట్టణంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శనివారం మూడో రోజుకు చేరింది. కార్మికులకు సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొలను శ్రీనివాస్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో భూతం నర్సింహ, రాసాల యాదయ్య, కొయ్యలగూడెం భిక్షం తదితరులున్నారు.

ఆలేరురూరల్: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు శనివారం సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, మండల కార్యదర్శి చొడబోయిన కనకయ్య, రమేష్, ఆంజనేయులు, పరుశరాములు, ప్రవీణ్, నరసింహ, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు మల్లేశం అన్నారు. శనివారం వలిగొండలోని సమ్మె శిబిరం వద్ద కార్మికులకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సింగారపు వెంకటేశం, చేకూరి నగేష్, కుమార్, పోలేపాక శంకర్, ఎడవెల్లి ఎల్లమయ్య వడ్డబోయిన వెంకటేష్, కొండే నరసింహ, కందుల లింగస్వామి, మధు, అంజయ్య, లలిత, వసంత, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గ్రామ పంచాయతీ కార్మికులు ఆత్మకూరు మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు వంటా– వార్పు చేసి నిరసన తెలిపారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు కూరెల్ల కృష్ణయ్య, గౌరవ అధ్యక్షుడు పెండెం సత్యపాల్, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, సిబ్బంది రేగటి శ్రీను, పత్తెపురం సుధాకర్, స్వామి, రమేష్, రామనర్సయ్య, పద్మ, లలిత, ఉప్పలమ్మ పాల్గొన్నారు.

గుండాల: మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ గుండాలలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం కొనసాగింది. కార్యక్రమంలో పరశురాములు, ఎల్లయ్య, మహేందర్, మల్లయ్య, సురేష్, అశోక్, అనిత పాల్గొన్నారు.

అడ్డగూడూరు: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం కొనసాగింది. చౌళ్లరామారం, లక్ష్మీదేవికాల్వ గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరి సమ్మెకు మద్దతు తెలిపారు. కార్మికులకు సర్పంచ్ జోజి రూ.8 వేలు, నారగోని అంజయ్య రూ.5 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు పాండు, లక్ష్మీదేవికాల్వ ఉపసర్పంచ్ గంగరాజు, బోడ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: జీపీ కార్మికులకు మల్టీపర్పస్ విధానం రద్దు చేసి ఆరోగ్య భద్రత కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బొమ్మలరామారం మండల కేంద్రంలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గూదె ఎల్లయ్య, సిద్దెంకి యాదగిరి, లక్ష్మీకాంతం, బాలయ్య, అండమ్మ, బాలమణి, మైసయ్య, మమత, అమీర్ అలీ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

→ బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వలిగొండ: మండలంలోని గొల్లపెల్లిలో ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మృతిచెందిన కమ్మగాని శ్రీను కుటుంబాన్ని శనివారం రాష్ట్ర కల్లుగీత కార్మిక సొసైటీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ పరామర్శించారు. వారికి రూ.25 వేల చెక్కు అందజేశారు. అదేవిధంగా సర్పంచ్ గూడూరు శివ శాంత్ రెడ్డి రూ.5 వేల ఆర్థికసాయం అందించారు. వారి వెంట మదర్ డెయిరీ డైరెక్టర్ గూడూరు శ్రీధర్ రెడ్డి, కాటిపెల్లి వెంకులు, గుండు దానయ్య, కర్ణాటక సైదులు, కలుకూరి నరసింహ ఉన్నారు.

→ ఆర్థికసాయం అందజేత

భువనగిరి: మండలంలోని బండసోమారం గ్రామానికి చెందిన మజ్జిగ మల్లయ్య(62) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. చందుపట్ల పీఏసీఎస్ డివిడెండ్ కింద రూ.30 వేల ఆర్థిక సాయాన్ని ఆ సంఘం చైర్మన్ ఎలిమినేటి మల్లారెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఆయన వెంట భూర్గు సౌజన్య లక్ష్మారెడ్డి, నల్ల లక్ష్మి, మల్లారెడ్డి, నర్సింహ్మ, గుర్రం నాగరాజు తదితరులున్నారు.

→ బాధిత కుటుంబానికి చేయూత

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్లలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఉప్పరబోయిన వెంకటయ్య కుటుంబానికి శనివారం ద గడ్స్ యూత్ ఆధ్వర్యంలో 50కిలోల బియ్యం అందజేశారు. అదేవిధంగా నోముల నర్సయ్య, లింగస్వామి, మహేష్‌లు 25కిలోల బియ్యం అందించారు. కార్యక్రమంలో ప్రవీణ్, మత్స్యగిరి, యాకూబ్, నవీన్, మల్లేష్, తేజ, సాయికిరణ్, స్వామి, రాజశేఖర్‌రెడ్డి, మధు, సందీప్, కిషోర్ పాల్గొన్నారు.

→ సామూహిక సీమంతం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని అల్లందేవిచెరువు గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదయ్య, స్వామి, ముత్యాలు, రాణమ్మ, ప్రేమలత, లావణ్య ఉన్నారు.

→ ధర్నాను జయప్రదం చేయాలి

చౌటుప్పల్: కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10న భువనగిరిలోని కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాగీరు కిష్టయ్య కోరారు. శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతటి అశోక్, మారగోని అశోక్, చింతకింది అంజయ్య, నర్సింహ, ఈదయ్య, అయిలయ్య, సత్యనారాయణ, యాదయ్య తదితరులున్నారు.

→ ఘనంగా శ్రీమద్దెలమ్మ దేవి హోమం

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని శ్రీ మద్దెలమ్మ దేవి బోనాల ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆలయంలో అమ్మవారి మేలుకొలుపు, గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ పూజ, హోమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ దంపతులు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు చెన్నకేశవులు, ఉపాధ్యక్షుడు గిరివాసు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, సహాయకార్యదర్శి యాదగిరి, కోశాధికారి ఆడెపు ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

→ అణగారిన వర్గాలకు అండగా సీపీఐ

మోటకొండూర్: అణగారిన వర్గాలకు అండగా సీపీఐ ఉంటుందని ఆ పార్టీ జిల్లా సహాయకార్యదర్శి బొలగాని సత్యనారాయణ అన్నారు. శనివారం మోటకొండూర్ మండలంలోని వర్టూర్ గ్రామంలో గువ్వ మచ్చేందర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట పార్టీ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, ఆలేటి బాలరాజు, పల్లె వెంకన్న, సుదగాని వెంకన్న, నల్ల రాములు, పల్లె శ్రీను, కర్రె సిద్దులు, గువ్వ వెంకన్న, గువ్వ పుష్ప, జ్ఞానేశ్వర్ తదితరులున్నారు.

→ ఎస్సైకు సన్మానం

భువనగిరి: భువనగిరి మండల రూరల్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సంతోష్ కుమార్‌ను శనివారం కూనూరు గ్రామ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాశం మహేష్ ఆధ్వర్యంలో సన్మానించారు. వారిలో సుధాకర్, రమేష్, సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

→ మొక్కల పంపిణీ

గుండాల: గుండాల మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో శనివారం మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కేమిడి అనిత, పంచాయతీ కార్యదర్శి బాలలక్ష్మి, వార్డు మెంబర్లు ఎల్లేష్, రామచంద్రు, ఫీల్డ్ అసిస్టెంట్ యాదయ్య, ఎల్లయ్య, అయిలయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వలిగొండ: ప్రభుత్వం గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు మద్దెల రాజయ్య అన్నారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్వహించిన గీత కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 10న కలెక్టరేట్‌ల వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గాజుల ఆంజనేయులు, పబ్బతి మల్లేశం, పలుసం స్వామి, శంకరయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కనెక్షన్ ఇవ్వని మీటర్‌కు రూ.477 బిల్లు

మోత్కూరు: మండలంలోని పాలడుగు గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన కొంపెల్లి సోమయ్య ఇంటికి విద్యుత్ మీటర్‌కు కనెక్షన్ ఇవ్వకుండానే అధిక బిల్లు నమోదైంది. మూడు నెలల క్రితం సోమయ్య ఇంటికి విద్యుత్ మీటర్ బిగించారు. కానీ కనెక్షన్ ఇవ్వలేదు. సాధారణ బిల్లు వేస్తున్నారు. దీంతో రీడింగ్ తీసినప్పుడు గత నెలకు సంబంధించి 27 రోజులకు యూనిట్స్ 0 చూపిస్తూ రూ.477 బిల్లు రీడింగ్ నమోదైంది. మీటర్‌కు కనెక్షన్ ఇవ్వకుండానే బిల్లు అధికంగా వేస్తున్నారని బాధితుడు వాపోయాడు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

అడ్డగూడూరు: తుంగతుర్తి పట్టణంలో ఈనెల 14న జరిగే ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. శనివారం అడ్డగూడురు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆత్మీయ సమ్మేళన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కూరాకుల యాదగిరి, లిదినేని నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో విద్యా కేంద్రాల ఏర్పాటు అభినందనీయం

మోత్కూరు: పల్లెల్లో విద్యా కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామంలో శ్రీ రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. విద్యా కేంద్రంలో ప్రతిరోజు సాయంత్రం విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తామని, శని, ఆదివారాల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో శిక్షణ ఉంటుందని కేంద్రం నిర్వాహకులు తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉదయ్‌కుమార్‌రెడ్డి, మనోజ్‌కుమార్‌రెడ్డి, ప్రతినిధులు వెంకటనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రేగటి మల్లమ్మ, ఉపాధ్యాయులు ఉప్పలయ్య పాల్గొన్నారు.